చేసుకుంటారు. అందువలన డ్రామానుసారం కళ్యాణార్థం డ్రామా యొక్క దృశ్యాలను త్రికాలదర్శిగా అయ్యి ధైర్యం మరియు ఉత్సాహంతో సమర్థ ఆత్మలుగా అయ్యి స్వయం సమర్థంగా ఉండండి మరియు విశ్వాన్ని కూడా సమర్థంగా చేయండి. రాయిని పగలుగొట్టటంలో అలసిపోవద్దు, స్వయం తుఫానులలో కదలవద్దు. అచంచలంగా అవ్వండి. అర్థమైందా? ఏం చేస్తున్నారో మరియు ఏం చేయాలో? పిల్లలు ఎలాంటి ఆటలు ఆడుతున్నారో? ఇదే ఆత్మిక సంభాషణ బాప్‌దాదాలు ఇద్దరికి జరిగింది. ఇప్పుడు సమర్థ ఆట ఆడండి, దాని ద్వారా ఈ ఆటలన్నీ సమాప్తి అయిపోతాయి. మనస్సు బలహీనం అవ్వటానికి బదులు సంతోషం అవుతుంది. ఇప్పుడు ఈ సంకల్పాలన్నింటిని ఈ మహా యజ్ఞంలో స్వాహా చేసి వెళ్ళాలి, కూడా తీసుకువెళ్ళకూడదు. సదాకాలికంగా స్వాహా చేసేయాలి. స్వయం స్వాహా అయిపోతే ఈ సంకల్పాలు ఎలా వస్తాయి? అందువలన స్వాహా అయిపోయినట్లు నైవేధ్యం (భోగ్) పెట్టి వెళ్ళాలి. సమర్థ సంకల్పాలనే పళ్ళుని నైవేధ్యంగా పెట్టాలి. అర్థమైందా? ఏమి నైవేధ్యం చేయాలో? మంచిది.

**ఈవిధంగా సదా నిశ్చింత, సదా నిశ్చయబుద్ధి ఆత్మలకి, ప్రతీ మహావాక్యం యొక్క మహాన్ అర్థం తెలుసుకునేవారికి, సంకల్పాలకు కూడా నిమిత్తంగా భావించేవారికి అనగా బాబా యొక్క సంకల్పమే పిల్లల యొక్క సంకల్పం, ఇలా మనస్సు, బుద్ధి, సంస్కారంలో బాబా సమానమైన వారికి, బాప్‌దాదాకి సమీప ఆత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సత్యతయే(రియాల్టీ)అన్నింటికంటేగొప్పరీవి(రాయల్టీ)..19-12-78

సర్వుల అదృష్టం తయారు చేసేవారు, భాగ్యవిధాత, శివబాబా తన యొక్క
తెలివైన, అదృష్టవంతులైన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా పిల్లలను చూసి హర్షిస్తున్నారు. ఎందుకంటే బాప్‌దాదాకి తెలుసు ఈ పిల్లలే తెలివైనవారు అని. ప్రతీ ఒక్కరి వర్తమానం మరియు భవిష్యత్తు యొక్క అదృష్టాన్ని చూసి ప్రతి ఒక్కరి చిత్రంలో అదృష్టాన్ని చూస్తున్నారు. బ్రాహ్మణుల యొక్క వర్తమాన ముఖకవళికల ద్వారా భవిష్యత్తుని చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డ స్వర్గాధికారి. పిల్లల అధికారాన్ని చూసి బాప్‌దాదాకి కూడా ఈశ్వరీయ గర్వంగా ఉంది - విశ్వమంతటిలో ఇటువంటి అదృష్టవంతులైన పిల్లలు ఎవరికి ఉండరు. ఇటువంటి గర్వం పిల్లలకి కూడా ఉంటుందా - మా వంటి అదృష్టం ఇంకెవరికీ ఉండదు అని.

బాప్‌దాదా ఈరోజు విశేషంగా ప్రతి ఒక్క బిడ్డలో ఒక విశేషతను చూస్తున్నారు - ప్రతి ఒక్కరిలో సత్యత (రియాల్టీ) అనే రీవి (రాయల్టీ) ఎంత వరకు వచ్చిందని. సత్యతయే రీవి. దీనికంటే పెద్ద రీవి ఇంకేదీ ఉండదు. రీవి అనేది ఏయే విషయాలలో లేదా సత్యత ఏయే విషయాలలో ఉండాలి? మొదట మీ స్వరూపం యొక్క సత్యత. సత్యత అంటే మీ అసలు స్వరూపం సదా స్మృతిలో ఉంటే స్థూల ముఖంలో కూడా అలౌకిక రీవి కనిపిస్తుంది. ఎవరు చూసినా కానీ వారి నోటి నుండి ఇదే మాట వస్తుంది - వీరు ఈ ప్రపంచంవారు కాదు, అలౌకిక ప్రపంచం యొక్క ఫరిస్తాలు లేదా స్వర్గం నుండి దేవత దిగి వచ్చిందని. ఇటువంటి రీవి అనుభవం అవుతుంది. రెండవ విషయం - స్మృతిలో సత్యత అనగా ఒక్క బాబా తప్ప మరెవ్వరు లేరు. ఈ


Created by Universal Document Converter

సత్యత యొక్క స్మృతి ద్వారా కర్మలో లేదా మాటలో కూడా రీవి కనిపిస్తుంది. ప్రతి కర్మ సత్యంగా అంటే శ్రేష్ఠంగా ఉంటుంది. అందువలన ఎవరు సంప్రదింపుల్లోకి వచ్చినా కానీ వారు ప్రతి కర్మలో బాబా సమానమైన చరిత్రను అనుభవం చేసుకుంటారు. ప్రతి మాటలో బాబా సమానంగా అధికారం (అథార్టీ) మరియు ప్రాప్తి యొక్క అనుభవం అవుతుంది అంటే ప్రతి మాట సమర్ధంగా, ఫలం ఇచ్చేదిగా ఉంటుంది. వీటినే సత్యవచనాలు అని అంటారు. ఇలా కర్మలో మరియు మాటలో సత్యత యొక్క రీవి ఉంటుంది. వారి సంప్రదింపు అనగా సాంగత్యం సత్యంగా ఉంటుంది కనుక అది పరుసవేది వలె పనిచేస్తుంది. ఎలా అయితే పరుసవేది లోహాన్ని కూడా పరివర్తన చేస్తుందో అలాగే సత్యత యొక్క రీవి గల ఆత్మ యొక్క సాంగత్యం అసమర్ధులను సమర్ధులుగా చేస్తుంది అంటే నకిలీని అసలుగా తయారుచేస్తుంది. ఇటువంటి ఆత్మ యొక్క నిజ మరియు రాయల్ నయనాలు అంటే దివ్యదృష్టి ఒక గారడీ వస్తువుగా పనిచేస్తుంది. ఇప్పుడిప్పుడే ముక్తి యొక్క అనుభూతి మరలా ఇప్పుడిప్పుడే జీవన్ముక్తి స్థితి యొక్క అనుభూతి, ఇప్పుడిప్పుడే చివరి అంతిమ జన్మ, మరలా ఇప్పుడే ఆది జన్మ యొక్క సాక్షాత్కారం చేయిస్తాయి. ఇప్పుడు చాలా దు:ఖం యొక్క స్థితి మరలా ఇప్పుడే చాలా సుఖవంతమైన జీవితాన్ని అనుభవం చేయిస్తాయి. “నేనే నువ్వు, నువ్వే నేను” అనే గారడీ మంత్రాన్ని అనుభవం చేయిస్తాయి అంటే 84 జన్మల యొక్క జ్ఞానాన్ని స్మృతి ఇప్పిస్తాయి. ఇప్పుడిప్పుడే స్థూల వతనం, సంగమయుగీ సుఖం యొక్క అనుభూతి, మరలా ఇప్పుడే సూక్ష్మ ఫరిస్తా స్వరూపం యొక్క అనుభూతి చేయిస్తాయి. ఇప్పుడిప్పుడే పరంధామనివాసి ఆత్మిక స్వరూపం యొక్క అనుభూతి, ఇప్పుడిప్పుడే స్వర్గం యొక్క సుఖమయ జీవితం యొక్క అనుభూతిని చేయిస్తారు. ఒక్క సెకనులో ఈ నాలుగు ధామాలను అనుభవం చేయిసాయి – ఇదే గారడీ మంత్రం.

ఇటువంటి రీవి గలవారు సదా సర్వ కర్మేంద్రియాల ద్వారా ఏదొక ప్రాప్తిని ఇచ్చేవారిగా అంటే దాతగా ఉంటారు. ఇలాంటి రీవి గల ఆత్మలు ఎలాంటి మాయా ఆకర్షణల వైపు సంకల్పం ద్వారా కూడా వంగరు అంటే ప్రభావితం అవ్వరు. ఎలాగైతే ఈరోజుల్లో ఉన్నత కుటుంబం యొక్క రీవి గల వారు సదా నిండుగా ఉంటారు కనుక ఎవరికీ ఎక్కడా ఆధీనమవ్వరు. అలాగే వీరికి కూడా సదా బుద్ధి నిండుగా ఉంటుంది. దీనినే స్థూలంగా పొట్ట నిండుగా ఉంది అంటారు. వీరి బుద్ధి ప్రతి ఖజానాతో నిండుగా ఉంటుంది. అందువలన ఏ అల్పజ్ఞ వ్యక్తి లేదా అల్పకాలిక వైభవం వైపు బుద్ధి వెళ్ళదు తీసుకోవాలి అని దృష్టి వెళ్ళటానికి వారికి ఏ వస్తువు లోటుగా ఉండదు. వారి నయనాలలో సదా బిందురూపుడైన బాబాయే నిండి ఉంటారు. ఇదే రీవి అనగా సత్యత. ఈ దేహం కూడా సత్యమైనది కాదు, ఆత్మయే సత్యం. అందువలన మిమ్మల్ని మీరు అడగండి – సత్యత యొక్క రీవి ఎంత వరకు వచ్చింది? రీవి నెంబరువారీగా ఉంటుంది కానీ నా నెంబర్ ఏది? అనేది పరిశీలించుకోండి. మొదటి తరగతిలో ఉందా లేక రెండవ తరగతిలో ఉందా? మూడవ తరగతి అని అయితే అనరు కదా? పంజాబ్ వారు ఏ నెంబర్? అందరు మొదటి తరగతి వారే కదా? ఒకవేళ రెండవ తరగతిలో ఉంటే ఈరోజు మొదటి తరగతిలోకి వచ్చేయండి. రెండవ తరగతి వారికి కూడా సంగమయుగంలో సర్వప్రాప్తులు అనుభవం అవ్వవు. కొన్ని ఉంటాయి, కొన్ని ఉండవు. కొంతమంది అంటారు కదా; శాంతి యొక్క అనుభూతి అయితే అవుతుంది, అతీంద్రియ సుఖం యొక్క అనుభవం లేదు; సంతోషం యొక్క అనుభూతి ఉంది కానీ శక్తిరూపం అనుభవం అవ్వటం లేదని. మొదటి తరగతి వారికి ప్రతి గుణం మరియు ప్రతి

Created by Universal Document Converter

శక్తి అనుభవమౌతాయి. ఒకవేళ ఏదైనా లోపంగా ఉంటే 14 కళలవారిగా రెండవ తరగతిలోకి వస్తారు. ఇటువంటి ఆత్మలు ఇప్పుడు కూడా శ్రేష్ఠ ప్రాప్తి నుండి వంచితంగా ఉండిపోతారు మరియు భవిష్యత్తులో కూడా సత్వప్రధాన ప్రాప్తికి బదులు సతో ప్రాప్తినే పొందుతారు. అంటే రెండవ తరగతి అయిపోయింది కదా! మొదటి తరగతి వారు సత్వప్రధానమైన రాజ్యం మరియు ప్రకృతి యొక్క సుఖం పొందుతారు. కానీ సతో ప్రాప్తి కాదు. అందువలన ఇప్పుడు ఆలోచించుకోండి ఏమి తీసుకోవాలో? సత్వప్రధాన ప్రాప్తియా లేక సతో ప్రాప్తియా? సర్వప్రాప్తుల అనుభూతి కావాలా? లేక కొన్ని ప్రాప్తుల అనుభూతి కావాలా? ఇది స్వయానికి స్వయమే నిర్ణయించుకోండి. అప్పుడు ధర్మరాజు దగ్గరకు వెళ్ళక్కరలేదు. అర్ధమైందా? సత్యత యొక్క రీవి ఎలా ఉంటుందో? ఇంకా రీవి యొక్క విస్తారం తర్వాత వినిపిస్తాను. మంచిది.

**ఈవిధంగా రీవిగా ఉండేవారికి, సదా సర్వప్రాప్తుల అనుభూతి స్వరూపులకి, ప్రతి కర్మ చరిత్రగా అంటే శ్రేష్ఠంగా చేసేవారికి, ఒక్క సెకనులో నాలుగు ధామాలను అనుభవం చేయించేవారికి, శ్రేష్ఠ అదృష్టవంతులకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

# ప్రతీ కల్పంలో అతి సమీప ఆత్మల యొక్క రూపం, రేఖ మరియు వేళ. 21-12-78

సర్వుల భాగ్యవిధాత అన్నీ తెలిసిన శివబాబా తన పిల్లలతో మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా అమృతవేళ పిల్లలతో మధుర కలయిక జరుపుకుంటూ, నాలుగువైపుల ఉన్న పిల్లలను చూసి పరస్పరం ఒక విశేషమైన విషయంపై ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. ఏ విషయం గురించి? ప్రతీ బిడ్డ యొక్క దివ్యజన్మ యొక్క రూపురేఖలు లేదా జన్మించిన ఘడియని అనగా వేళని చూస్తున్నారు. ప్రతీ ఒక్కరి వేళ మరియు రూపురేఖల ఆధారంగా వర్తమాన సంగమయుగీ జీవితం మరియు భవిష్య జీవితం ఆధారపడి ఉంది. రూపంలో ఏమి చూశారు? జన్మిస్తూనే శక్తిరూపం యొక్క మెరుపు ఉందా; వియోగం నుండి యోగం యొక్క రేఖ ఉందా అంటే చాలా దప్పికతో ఉన్న రూపం ఉందా మరియు సేవాధారి స్వరూపం ఉందా, రాగానే సదా అతీంద్రియ సుఖం యొక్క రూపం ఉందా అని చూశారు. వాటితో పాటు రేఖలు ఏమి ఉన్నాయి? వస్తూనే సంపూర్ణ దీపపుపురుగుల యొక్క రేఖ ఉందా? లేదా పురుషార్ధి రేఖ ఉందా? వరదాని రేఖ ఉందా? ధైర్యం మరియు ఉల్లాసం యొక్క రేఖ ఉందా లేక జన్మ తీసుకుంటూనే సహయోగం ఆధారంగా నడిచే రేఖ ఉందా అని చూస్తున్నారు. అలాగే వేళని కూడా చూస్తున్నారు. సెకనులో నిశ్చయబుద్ధి అయ్యారా? ఏడు రోజుల కోర్సు తర్వాత అయ్యారా లేక చాలా సమయం తర్వాత నిశ్చయబుద్ధి అయ్యారా లేక సంశయం మరియు నిశ్చయం యొక్క యుద్ధం జరుగుతూ జరుగుతూ నిశ్చయబుద్ధి అయ్యారా లేక ఇప్పటికీ ఇంకా యుద్ధమే జరుగుతుందా? ఒక సెకనులో నిశ్చయం అంటే దృష్టి ద్వారా అద్భుతం. రెండవ నెంబర్ - శ్రేష్ఠ మాట ద్వారా అద్భుతం జరిగినవారు. మూడవ నెంబర్ - వ్యాపారస్తునితో వ్యాపారం చేసినట్లుగా విలువను మాటిమాటికీ తెలుసుకుని ఆ తర్వాత మరజీవ అయినవారు. నాలుగవ నెంబర్ - కొంచెం ప్రాప్తి, స్నేహం, సాంగత్యం, పరివర్తన ఆధారంగా ఇప్పుడే సంశయం మరలా ఇప్పుడే నిశ్చయం ఇలా ఉన్నవారు. ఈరోజు


Created by Universal Document Converter